విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA








Telangana | సంపుటి: 1, సంచిక: 198 | volume: 1, Issue: 198 | ఆదివారం 15 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## అస్సాం పర్యటనలో ప్రధాని మోదీ ప్రారంభించిన మెగా ప్రాజెక్టులు



**దిబ్రూగఢ్/గువాహటి:** అస్సాం పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి మోదీ పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. సుమారు రూ. 5,450 కోట్ల వ్యయంతో రూపొందిన మౌలిక సదుపాయాల పనులకు శ్రీకారం చుట్టారు. ఈశాన్య భారతదేశంలో తొలి అత్యవసర ల్యాండింగ్ ఫెసిలిటీ (ELF), బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన కుమార్ భాస్కర్ వర్మ సేతు, జాతీయ డేటా సెంటర్, ఐఐఎం-గువాహటి విస్తరణ, పీఎమ్ ఈ-బస్ సేవ పథకం కింద 225 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. దిబ్రూగఢ్ జిల్లాలోని మోరన్ బైపాస్ వద్ద జాతీయ రహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై ప్రధాని ప్రత్యేక విమానంలో ల్యాండ్ కావడం విశేషంగా నిలిచింది. భారత వాయుసేన సమన్వయంతో నిర్మించిన ఈ సదుపాయం అత్యవసర పరిస్థితుల్లో సైనిక, పౌర విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌కు అనుకూలంగా రూపొందించారు. 40 టన్నుల వరకు యుద్ధవిమానాలు, 74 టన్నుల వరకు బరువైన రవాణా విమానాలు వినియోగించగల విధంగా రన్‌వే నిర్మించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ, సహాయక చర్యలకు ఇది కీలకంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం గువాహటిలో బ్రహ్మపుత్రపై నిర్మించిన కుమార్ భాస్కర్ వర్మ సేతును ప్రధాని ప్రారంభించారు. సుమారు రూ. 3,030 కోట్ల వ్యయంతో ఆరు లేన్లుగా నిర్మించిన ఈ వంతెన గువాహటి-ఉత్తర గువాహటి మధ్య ప్రయాణ సమయాన్ని ఏడు నిమిషాలకు తగ్గించనుంది. భూకంపాలను తట్టుకునే బేస్ ఐసొలేషన్ సాంకేతికత, ప్రత్యేక బేరింగులు, బ్రిడ్జి హెల్త్ మానిటరింగ్ సిస్టమ్‌ను ఇందులో అమలు చేశారు. అనంతరం గువాహటి లచిత్ ఘాట్ వద్ద పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. జాతీయ డేటా సెంటర్ ద్వారా డిజిటల్ సేవలు బలోపేతం కానుండగా, ఐఐఎం,గువాహటి విస్తరణతో ఉన్నత విద్యకు కొత్త అవకాశాలు లభించనున్నాయి. పీఎమ్ ఈ-బస్ సేవ పథకంలో భాగంగా 225 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించడం ద్వారా పర్యావరణహిత రవాణాకు ప్రోత్సాహం లభించనుంది. ఈ ప్రాజెక్టులు ఈశాన్య ప్రాంత అభివృద్ధికి గొప్ప ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

## మహా శివరాత్రి సందర్భంగా సీఎం శుభాకాంక్షలు

- రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి శుభాభినందనలు...
- సుభిక్ష తెలంగాణ కోసం మహాదేవునికి ప్రార్థనలు...
- భక్తులకు ఆయురారోగ్యాలకై ఆకాంక్ష...

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి





ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని మహాదేవునిని ప్రార్థించారు. మహా శివరాత్రి ఉపవాస దీక్షలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులందరికీ శివయ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సీఎం ఆకాంక్షించారు. భక్తి, విశ్వాసాలతో నిర్వహించే ఈ పర్వదినం సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న అధికారులకు, సేవలందిస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. శాంతి, సామరస్యాలతో పండుగను జరుపుకోవాలని ప్రజలను ముఖ్యమంత్రి కోరారు.

## జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు



**డెస్క్:** క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో దశలవారీగా ఈ కేంద్రాలను ప్రారంభించనుండగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చర్యతో కీమోథెరపీ వంటి కీలక చికిత్సలు రోగుల నివాస ప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి. క్యాన్సర్ చికిత్స కోసం రోగులు తరచూ పెద్ద నగరాలకు ప్రయాణించాల్సి వస్తోంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలకు ఇది శారీరకంగా, ఆర్థికంగా తీవ్రమైన భారంగా మారుతోంది. ప్రయాణ ఖర్చులు, బస, ఆహారం, ఉపాధి నష్టాలు వంటి అంశాలు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. కీమోథెరపీ తీసుకునే రోగులు బలహీనంగా ఉండటంతో వారికి తోడుగా కుటుంబ సభ్యులు వెళ్లాల్సి రావడం అదనపు భారాన్ని మోపుతోంది. ఈ ఇబ్బందులను దూరం చేసేందుకే ప్రభుత్వం జిల్లాస్థాయిలో డే కేర్ క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. మందుల కొరత లేకుండా సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తూ, జిల్లాస్థాయిలోనే నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నిర్ణయం గ్రామీణ ప్రాంతాల రోగులకు ముఖ్యమైన ఉపశమనంగా భావిస్తున్నారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ స్పందన



**హైదరాబాద్:** తెలంగాణలో జరిగిన పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ ఫలితాలు తమ సంక్షేమ పాలనకు, ప్రజల తెలంగాణ నమూనాకు ప్రజలు ఇచ్చిన ఆమోదమని ఆయన పేర్కొన్నారు. శనివారం 'ఎక్స్' వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ, ఈ విజయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు మరియు తెలంగాణ ప్రజలకు అంకితం చేశారు. ప్రతి కుటుంబానికీ అభివృద్ధి ఫలాలు అందించాలనే తమ లక్ష్యం పట్ల కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మొత్తం 116 మున్సిపాలిటీలకు గాను కాంగ్రెస్ పార్టీ 64 చోట్ల జయకేతనం ఎగురవేసింది. అలాగే 7 నగరపాలక సంస్థల్లో మూడింటిని కైవసం చేసుకుంది. మంచాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లు కాంగ్రెస్ ఖాతాలో చేరడం పార్టీకి కీలక విజయంగా నిలిచింది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కేవలం 13 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లతో పరిమితమైంది. మరో 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించకపోవడంతో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయి. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ ఆధిపత్యం ప్రదర్శించగా, ఈసారి బీఆర్ఎస్ పనితీరు గణనీయంగా తగ్గినట్లు ఫలితాలు వెల్లడించాయి. బీజేపీ సొంతంగా ఒక్క మున్సిపాలిటీని గెలవనప్పటికీ, కరీంనగర్, నిజామాబాద్ నగరపాలక సంస్థల్లో అతిపెద్ద పార్టీగా అవతరించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తం 2,582 మున్సిపల్ వార్డులకు గాను కాంగ్రెస్ 1,347 వార్డుల్లో విజయం సాధించగా, బీఆర్ఎస్ 717, బీజేపీ 261 వార్డులను గెలుచుకున్నాయి. బుధవారం జరిగిన పోలింగ్‌లో 73 శాతానికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శుక్రవారం ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక అధికారిక ఫలితాలను ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల భవిష్యత్ దిశను నిర్దేశించనున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఇండిగో విమానంలో బాంబు బెదిరింపు



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో సంచలన ఘటన చోటుచేసుకుంది. ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లు బెదిరింపు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం ఉదయం 9.15 గంటలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌కు బయలుదేరాల్సిన విమానంలో ఈ ఘటన జరిగింది. ప్రయాణికులు ఎక్కిన అనంతరం టాయిలెట్‌లో చేతితో రాసిన బెదిరింపు స్లిప్‌ను సిబ్బంది గుర్తించారు. స్లిప్‌లో బాంబు ఉన్నట్లు పేర్కొనడంతో సిబ్బంది వెంటనే విమానాశ్రయ అధికారులను అలెర్ట్ చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యగా విమానాన్ని ఐసోలేషన్ బే వద్దకు తరలించారు. భద్రతా ప్రోటోకాల్ మేరకు విమానంలోని అన్ని ప్రయాణికులను సురక్షితంగా ఖాళీ చేయించారు. ప్రయాణికులను టెర్మినల్ ప్రాంతానికి తరలించి అదనపు భద్రతా ఏర్పాట్లు చేశారు. భద్రతా దళాలు, బాంబు నిర్వీర్య దళాలు విమానాన్ని పూర్తిగా తనిఖీ చేశాయి. ఇండిగో సంస్థ భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ అధికారులతో పూర్తిగా సహకరించినట్లు వెల్లడించింది. ఈ ఘటనతో విమానాశ్రయంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది. బెదిరింపు వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు సీసీటీవీ దృశ్యాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ప్రయాణికుల భద్రతే తమకు ప్రథమ ప్రాధాన్యత అని అధికారులు స్పష్టం చేశారు.

## పురపోరులో పొంగులేటి మ్యాజిక్ 70 శాతం సక్సెస్ రేటు



- 249 వార్డుల్లో ప్రచారం 174 చోట్ల హస్తం జెండా...
- ఉమ్మడి ఖమ్మం, వరంగల్‌లో కాంగ్రెస్ ప్రభంజనం...
- శీనన్న వ్యూహంతో ప్రత్యర్థుల కోటలు బద్దలు...

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 :** మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అజేయ శక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించిన బాధ్యతను సవాలుగా తీసుకుని కేవలం పది రోజుల్లో 249 వార్డుల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఆ ప్రచార ఫలితంగా 174 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడంతో సుమారు 70 శాతం సక్సెస్ రేటు నమోదు కావడం విశేషం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డుల్లో 24 చోట్ల కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో 22 స్థానాలు గెలుచుకోగా, కల్లూరులో 12, సత్తుపల్లిలో 17 వార్డులను హస్తం ఖాతాలో వేసుకున్నారు. ఇల్లందులో 19, అశ్వారావుపేటలో 17 స్థానాల్లో గెలిచి జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పట్టు బలపడినట్లు స్పష్టం అయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా శీనన్న వ్యూహం ఫలించింది. భూపాలపల్లిలో 16 వార్డులు గెలుచుకోగా, పరకాలలో 13, స్టేషన్ ఘన్‌పూర్‌లో 13 స్థానాలు సాధించి కాంగ్రెస్ ప్రాభవాన్ని చాటింది. ప్రత్యర్థుల బలమైన కోటలుగా భావించిన ప్రాంతాల్లోనూ పార్టీ విజయపథంలో దూసుకెళ్లడం గమనార్హం. మొత్తంగా మంత్రి పొంగులేటి ప్రచారం నిర్వహించిన 249 వార్డుల్లో 174 స్థానాల్లో విజయం సాధించడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. రేవంత్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి ఫలితమే ఈ విజయమని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ఫలితాలతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ పురపాలికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించినట్లు స్పష్టం అయింది.

## బెల్లంపల్లిలో బీఆర్ఎస్‌లో చేరికలు

- హంగ్ నేపథ్యంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు...
- కాంగ్రెస్‌పై గెలిచిన కౌన్సిలర్ గులాబీ గూటికి...

**హైదరాబాద్:** బెల్లంపల్లి మున్సిపాలిటీలో హంగ్ పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో రాజకీయ



పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరడం ప్రాధాన్యం సంతరించుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై విజయం సాధించిన 26వ వార్డు కౌన్సిలర్ కుమారస్వామి గులాబీ పార్టీలోకి చేరారు. రాష్ట్ర నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా 30వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ శంకర్ సింగ్ కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ చేరికలు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జరిగాయి. మున్సిపాలిటీలో స్పష్టమైన మెజారిటీ కోసం జరుగుతున్న రాజకీయ ప్రయత్నాల్లో ఈ పరిణామం కీలకంగా మారింది. స్థానిక అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు వారు వెల్లడించారు. వీరితో పాటు బీజేపీకి చెందిన 34వ వార్డు కౌన్సిలర్ రామూర్తి కూడా కేటీఆర్‌ను కలిసి తన మద్దతు తెలిపారు. అధికార సమీకరణాల్లో ఈ మద్దతు కీలకమవుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఛైర్‌పర్సన్ ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హంగ్ నేపథ్యంలో జరుగుతున్న ఈ చేరికలు స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తున్నాయి. రాబోయే రోజుల్లో మరిన్ని పరిణామాలు చోటుచేసుకునే అవకాశముందని సమాచారం. ప్రజా అభివృద్ధి, స్థిరమైన పాలన లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని పార్టీ నాయకులు తెలిపారు.

# గాడ్కోల్ గ్రామం లో ఆరోగ్య కేంద్రంలో వాటర్ ప్యూరిఫైడ్



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 14**సిరికొండ మండలం గాడ్కోల్ గ్రామంలో ఈరోజు ఆరోగ్య ఉప కేంద్రంలో వాటర్ ప్యూరిఫైయర్ బిగించడం జరిగింది. గతవారం గాడ్కోల్ ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, ఏఎన్ఎం ఆరోగ్య కేంద్రం కు వచ్చే గర్భిణీ స్త్రీలకు మరియు రోగుల కొరకు త్రాగునీటి సౌకర్యం కోసం వాటర్ ప్యూరిఫైడ్ బిగించాలని కోరడంతో స్పందించినఉప సర్పంచ్ తన సొంత పైసలతో 8000 వేల. విలువగల ప్యూరిఫైయర్ వాటర్ మిషన్ బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు నెంబరులు తలారి హేమంత్ గంభీరావుపేట అఖిల్ ఐకెపి వివోఏ స్వామి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవస్థానానికి ఎలక్ట్రానిక్ డ్రమ్ అందజేసిన



**–నచ్చురాజు రఘునాథ రావు కుమార్తె ఉషారాణి...**

**బెజ్జంకి, ఫిబ్రవరి 14( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలోనీ హనుమాన్ దేవస్థానానికి మంగళహారతి ఇచ్చేటప్పుడు ఉపయోగించే ఎలక్ట్రానిక్ డ్రామ్ నీ నచ్చురాజు రఘునాథరావు కుమార్తె సమయ్మంత్రి ఉషారాణి ఎలక్ట్రానిక్ డ్రం ని శనివారం హనుమాన్ దేవస్థాన భక్త మండలికి అందజేశారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్త మండలి, గుగ్గిళ్ళ గ్రామపంచాయతీ పాలకవర్గం మాట్లాడుతూ నచ్చురాజు రఘునాథ రావు కుమార్తె ఉషారాణి దాతగా నిలిచి ఎలక్ట్రానిక్ డ్రం ని హనుమాన్ దేవస్థానానికి తమ సొంత డబ్బులతో కొని ఇచ్చినందుకుగాను భజన మండలి,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పురోహితులు గుండయ్య శర్మ హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య, ఉపసర్పంచ్ దుగ్యని లావణ్య, వార్డు కొంకటి సంపత్, కొంకటి కుమార్, కొంకటి సురేష్,గ్రామ ప్రజలు చెప్యాల సంతోష్,వొడ్నాల రాజేశం,జిల్లా అనంతం, సీత సంతోష్,సుంకర పల్లి లక్ష్మన్, మధు,హనుమాన్ భక్త బృందం తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రామ్ సాగర్ పాఠశాల విద్యార్థిని ఎన్నిక




**రాయపోల్ ఫిబ్రవరి 14( మన వార్త)**సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాయపోల్ మండలం రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి సిహెచ్. అపూర్వ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సిద్దిపేట స్టేడియంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో రాయపోల్ మండలం రాంసాగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని సిహెచ్. అపూర్వ ప్రతిభాపాటవాలు ప్రదర్శించింది. రాయపోల్ మండల జట్టు తరపున అద్భుత ఆటతీరు కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 21 నుంచి 23 వరకు హైదరాబాద్ గచ్చిబౌలిలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో అపూర్వ పాల్గొననుంది. విద్యార్థిని సాధించిన విజయంపై గర్వం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థిని అపూర్వను, ఆమెకు శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.డి. అనీఫ్‌ను ఉపాధ్యాయ బృందం అభినందించి హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర స్థాయిలోనూ రాంసాగర్ పాఠశాల పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబైన శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర్ స్వామి ఆలయం

**– ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ చైర్మన్,సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్...**

**రాయపోల్ ఫిబ్రవరి 14 (మన వార్త)**మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని శంభు లింగేశ్వర ఆలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అందంగా ముస్తాబు చేశారు. మూడు రోజులపాటు శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయంలోని విగ్రహాలను రంగురంగులతో అలంకరించారు. ఎత్తైన గుట్టపై స్వయంభుగా వెలసిన శంభు లింగేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే దైవంగా ప్రసిద్ధిగాంచాడు. ప్రతి సంవత్సరం శివరాత్రికి మూడు రోజులపాటు జాతర నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ప్రతి ఏటా చేగుంట, గజ్వేల్,సిద్దిపేట, రాయపోల్, తొగుట,మిరుదొడ్డి,రామాయంపేట, హైదరాబాద్ తదితర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. భక్తుల సౌకర్యం ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఉత్సవాల్లో పాల్గొననున్నారు. వీరితోపాటు సాంస్కృతిక శ్రీ మల్లికార్జున గుంటి కుమార్ కళ బృందం,షర్మిల–లావణ్య ఈవెంట్స్ కార్యక్రమాల నిర్వహణలో ప్రముఖ కళాకారులు హాజరుకానున్నారు. ఉదయం 10 గంటలకు భక్త బృందంతో భజన కీర్తనలు, 15న అఖండ దీపారాధన గణపతి పూజ, గ్రామదేవతలకు పూజలు, ఆరాధన, ఉమామహేశ్వరి స్వామి కళ్యాణం, ఒడిబియ్యం సేకరించుట, మంగళ వాయిద్యాలతో స్వామివారి ఎదుర్కోలు, ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి శంభు దేవుని గుట్ట వరకు హోమగుంట ప్రతిష్ట, 16న మూడో రోజు అగ్నిగుండాలు బలిహారం, భక్తులు అగ్నిగుండం తొక్కుట,బండ్ల ఊరేగింపు, జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ తెలిపారు. ఇప్పటికే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేసి, భక్తులకు మంచినీటి సదుపాయం బస చేయడానికి గల ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేసింది. కాగా భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తొగుట సిఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్సై అరుణ్ కుమార్ తో సహా పోలీస్ బందోబస్తు నిర్వహించడానికి పోలీసులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం ఆలయ కమిటీ చైర్మన్, సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్. శ్రీశ్రీశ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి వసతిని ఏర్పాటు చేశాము.



# ఏడుపాయల ప్రత్యేక బస్సులను ప్రారంభించిన ఎస్ఐ



**జహీరాబాద్, ఫిబ్రవరి 14 (మన వార్త):** జహీరాబాద్ ఆర్టీసీ డీపో ప్రాంగణంలో శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు కౌంటరును జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ ప్రారంభించారు. మహా శివరాత్రి సందర్భంగా ఏడుపాయలకు, ఝురాసంగం కేతకీ సంగమేశ్వర ఆలయానికి వెళ్ళే ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించి ఇబ్బందులు పడకూడదని ఎస్ఐ ప్రజలకు సూచించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ టి స్వామి మాట్లాడుతూ ఝురాసంఘం, ఏడుపాయల జాతరలకు అధిక సంఖ్యలో భక్తులు వెళుతుంటారని, ప్రయాణికుల అభ్యర్థన మేరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. జాతర ప్రత్యేక బస్సులు 14 తేదీ నుండి 18 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్వేత, గ్యారేజ్ ఇంచార్జ్, తిరుమలేష్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# భట్టి నాయకత్వానికి జై కొట్టిన మధిర ప్రజలు



**–కాంగ్రెస్ కూటమి చరిత్ర రికార్డు రాసింది...**
**–ఒకవైపే లెక్కపెట్టు అనేలా తీర్పు...**
**–సామినేని సుజాత విజయోత్సవ ర్యాలీలో పార్టీ శ్రేణులు...**

**మధిర, ఫిబ్రవరి 14 ( మన వార్త ):**మధిర ప్రజలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వానికి జై కొట్టారు. మధిర మున్సిపాలిటీలో 22 వార్డులకి జరిగిన ఎన్నికల్లో ఒకవైపే లెక్క పెట్టు...రెండోవైపు లెక్క పెట్టడానికి ఏమీ లేదన్నట్లుగా తీర్పుచేశారు. 22 వార్డుల్లో 21 వార్డులు కాంగ్రెస్ కూటమి గెలుపొంది చరిత్ర రికార్డు రాసింది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. 4వ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామినేని సుజాత రామనాథం విజయోత్సవ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవరావు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఈ ర్యాలీలో భారీ స్థాయిలో పాల్గొన్న కాంగ్రెస్,టీడీపీ పార్టీ అభిమానులు కార్యకర్తలు డిజె సౌండ్ తొ కేరింతలు,డప్పు నాట్యాలు మధ్య సంబరాలు చేసుకున్నారు.

# నల్లమల కమలాదేవి మృతి బాధాకరం



**–సంతాపం ప్రకటించిన సిపిఐ నేత బెజవాడ రవిబాబు...**

**మధిర, ఫిబ్రవరి 14( మన వార్త )** సీపీఐ అగ్ర నాయకులు, అమరజీవి కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ సతీమణి నల్లమల కమలాదేవి (87) ఫిబ్రవరి 14, 2026 శనివారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, ఈరోజు ఉదయం 10.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల సీపీఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు సంతాపం ప్రకటించారు. నల్లమల గిరిప్రసాద్ స్వగ్రామము మధిర మండలంలోని తొండల గోపవరం గ్రామం, ఈ ప్రాంత అభివృద్ధికి, కమ్యూనిస్టు ఉద్యమానికి గిరిప్రసాద్ నేటికీ స్ఫూర్తిదాయంగా నిలిచి ఉన్నారు.

# సివిల్ ప్రొడక్షన్ లీగల్ సర్వీస్ రెండోవ వార్షికోత్సవం



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:14**రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో సివిల్ ప్రొడక్షన్ లీగల్ సర్వీస్ జిల్లా అధ్యక్షులు అనుముల శ్రీకాంత్, మరియు చైర్మన్ మహమ్మద్ లాలా, ఆధ్వర్యంలో రెండవ వార్షికోత్సవం ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సెక్రటరీలు పిట్ల ప్రభాకర్, ఆరెల్లి కాశీ విశ్వేశ్వర్, కో ఆప్షన్ సభ్యులు సుదమల్ల శ్రీనివాస్, జిల్లా చైర్మన్ మహమ్మద్ లాలా, మాట్లాడుతూ.. జిల్లాలో ఎలాంటి అన్యాయాలు, అక్రమాలు జరిగిన ప్రజలను ఇబ్బందికి గురిచేసిన వారి యొక్క సమస్యలు తీర్చడానికి లీగల్ సర్వీస్ ముందుంటుందని ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందాన్ని నింపడానికే లీగల్ సర్వీస్ ఏర్పాటు చేశామని తెలిపారు

# ఘనంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:14** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం, నారాయణపూర్ గ్రామంలో, మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రం నుండి ప్రారంభమయ్యాయి. శివాలయంలో శనివారం అర్చకులు దయానంద్ శర్మ, ఆధ్వర్యంలో ఉదయం బలిహరణం ధ్వజారోహణం కావించారు అనంతరం హోమం ఉదయం సాయంత్రం చేశారు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ దత్తత దేవాలయమైన ఈ శివాలయంలో కల్యాణానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, తెలిపారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ లు, మేతె లక్ష్మారెడ్డి, బొలగం సత్యనారాయణ, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, నాయకులు నిమ్మ సుధాకర్ రెడ్డి, నల్ల పరుశురాములు, మోతే మల్లారెడ్డి, సూర నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీపాలకవర్గానికి శాల్వా కప్పి సన్మానం చేసిన అంగన్వాడీ టీచర్స్



**మన వార్తా ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:14** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం, రాచర్ల గొల్లపల్లి గ్రామంలో,సర్పంచ్ కొండ రమేష్ గౌడ్,ఉపసర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి, మరియు పాలకవర్గ సభ్యులకు గొల్లపల్లి అంగన్వాడీ టీచర్లు పాతూరి మంజుల, మర్రి శ్రీమతి, అందే అనిత గార్లు ఆత్మీయ సన్మానం చేశారు ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు గాంతుల సత్తయ్య యాదవ్, గొర్రె మల్లేష్ యాదవ్, కొండ పర్శగౌడ్, ఆకుల రామచంద్రం, హరీష్, సతీష్, గ్రామపంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, గార్లకు అంగన్వాడీ టీచర్స్ శాలువా కప్పి సన్మానించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ .

## బండలింగంపల్లి గ్రామములో సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేసిన గ్రామ సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్



**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:14** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం, బండ లింగంపల్లి గ్రామానికి, చెందిన గంగసరపు పెద్ద దేవయ్య, కు 10,000 రూపాయల చెక్ ఇవ్వడం జరిగనది వారితో పాటు గ్రామ ఉపసర్పంచ్ బొడ్డు రాజు, మరియు పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, గంగసరపు రాము, చంద్రయ్య, ఆకారపు ఆంజయ్య, చంద్రయ్య,ఎస్కే షకీర్,అబ్బు, మంచిర్యాల దత్తాద్రి, కోయడ తిరుపతి గౌడ్, దేవరాజు, ఆరిఫ్, సిరిసిల్ల శాసన సభ్యులు కెటి రామారావు,కి ఇట్టి చెక్కులు పొందిన కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు,

# జాతరకు ముస్తాబైన దేవాలయాలు



**–రామారంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు.....**
**–ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు....**

**రాయపోల్.పిబ్రవరి 14( మన వార్త):**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం రామారం, మంతూరు తదితర గ్రామాల్లో శివాలయాలు ఉత్సవ శోభతో ముస్తాబయ్యాయి. రామారం మహాదేవుని ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా పంచామృత రుద్రాభిషేకం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం రుద్రహోమం అనంతరం పార్వతీ పరమేశ్వరుల కల్యాణాన్ని ఘనంగా జరపనున్నారు. మంగళవారం ఉదయం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, సర్పంచ్, పాలకవర్గ సభ్యులు తెలిపారు. మంతూరులో మల్లన్న కళ్యాణం మహాశివరాత్రి సందర్భంగా మంతూరు గ్రామంలోని మల్లన్న గుట్ట ఆలయంలో శనివారం హోమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆదివారం అభిషేకం నిర్వహించి, సాయంత్రం మల్లన్న కళ్యాణం, అన్నదాన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. పార్థేశ్వరాలయంలో నేడు కళ్యాణ మహోత్సవం రాయపోల్ మండల కేంద్రంలోని శ్రీ ఉమా పార్థీవేశ్వర ఆలయంలో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి స్వామివారికి పంచామృతాభిషేకం. పుష్పాలంకరణ. బిల్వార్చన. మంగళ హారతి. మంత్రపుష్పం. తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం స్వామివారి ఎదుర్కోలు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్ధరాత్రి ఒంటిగంట నుంచి ఉదయం 5 గంటల వరకు లింగోద్భవ కాలానికి పంచామృత అభిషేకం స్వామివారి అలంకరణ మంగళహారతులు తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఎక్సైజ్ సిఐ రెండు సంవత్సరాలు విధులు పూర్తి చేసుకున్న సందర్భంగా సన్మానం




**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:14** రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డిపేట మండల ఎక్సైజ్ సీఐ గా శ్రీనివాస్ విధుల్లో చేరి రెండు సంవత్సరాలు శనివారం తో పూర్తి కావడంతో ఆయనను ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్, వార్డు సభ్యులు గంట బాలకృష్ణ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు గంట వెంకటేష్ గౌడ్,లు కలిసి ఎక్సైజ్ సిఐ కార్యాలయంలో శాలువతో సన్మానించి మరియు మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్, ఇలా అన్నారు అదేవిధంగా ఎట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్, శుభాకాంక్షలు తెలిపారు.

## బొప్పాపూర్లోని శివ పరాశక్తి పీఠంలో శివరాత్రి వేడుకలు

**-రుద్రాక్షలతో అభిషేకాలు, సప్త హారతులు,అఖండ భజనలతో పూజలు...**

**( మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:14**శివరాత్రి పర్వదినం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్, గ్రామ శివపరాశక్తి పీఠంలో పలు విధాల పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శివ పరాశక్తి పీఠం పీఠాదిపతి మనోహర్ రాజు గురూజీ తెలిపారు. ఈ నెల15 న శివరాత్రి పర్వదినం జరుపుకుంటున్నందున తమ పీఠంలో సాయంత్రం 4 గంటల నుండి శివ అభిషేకాలు,భక్తుల చే శివలింగానికి రుద్రాక్షలతో అభిషేకం, చేయించనున్నట్లు ,అనంతరం భక్తులకు అల్పాహారం, పాలు,పండ్లు వితరణ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అఖండ భజన,సప్త హారతుల పూజలు,లింగోద్భవ అభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివ పరాశక్తుల అనుగ్రహం పొందాలని పీఠాధిపతి మనోహర్ రాజు గురూజీ తెలిపారు.



## గెలుపొందిన కౌన్సిలర్లకు ఎన్నిక ధ్రువపత్రాలు అందజేసిన అధికారులు



**రామాయంపేట ఫిబ్రవరి 14 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు మధుసూదన్, శ్రవణ్, చేతుల మీదుగా ఎన్నిక ధ్రువ పత్రాలను అందజేశారు, కాంగ్రెస్ నుండి గెలుపొందిన గజవాడ లావణ్య, రవి, బైరం స్వప్న, పుట్టి సందీప్, గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, డాకి శ్యామల, పోచమ్మల నవనీత, తోపాటు బీఆర్ఎస్ నుండి గెలుపొందిన ప్రవీణ్, చౌదరి చరిత, మద్దెల మాధవి, బిజెపిని గెలుపొందిన శంకర్ గౌడ్ లకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికధ్రువ పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ ఎన్నికల అధికారి తూప్రాన్ ఆర్డీవో జయ చంద్ర రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు రామాయంపేట లో ప్రశాంతంగా జరగడం సంతోషంగా ఉందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు, సోమవారం ఉదయం 11 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని, చైర్మన్ ఎన్నిక కోసం అందరికీ నోటీసులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు, చైర్మన్ ఎన్నిక సమావేశానికి సరిపడ కోరం ఉంటేనే ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని ముందుగా చైర్మన్ ఎన్నిక నిర్వహించి అనంతరం వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని, కోరం లేకపోతే రెండు కూడా వాయిదా వేయడం జరుగుతుందని తెలిపారు, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తున్నందున ఆ ప్రాంతం మొత్తం 163 సెక్షన్ అమల్లో ఉంటుందని జనం ఎవరు కూడా అక్కడికి గుంపులు గుంపులుగా రాకూడదని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సాయిబాబా,ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ రఘువరన్, సిబ్బంది పాల్గొన్నారు

## మల్లన్న సాగర్ నుండి బస్వాపూర్ రిజర్వాయర్కు నీటి విడుదల...

**-హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14**మల్లన్న సాగర్ 15వ కాల్వ నుంచి బస్వపూర్ రిజర్వాయర్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య నీటిని విడుదల చేశారు. జగదేపూర్ మండలం పీర్లపల్లి గ్రామం వద్ద ఉన్న 15వ కాల్వ ప్యాకేజీ నుంచి గేట్ వాల్‌ను తిప్పి , రైతుల కోరిక మేరకు నీటిని విడుదల చేశారు. ఈ నీటి విడుదలతో ఇటు తుర్కపల్లి మండలం ఆటు యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి సమస్యకు ఉపశమనం లభించనుంది. నీటిని విడుదల చేసిన అనంతరం గంగమ్మకు కొబ్బరికాయలు కొట్టి , పూలు చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రైతులు మంచి పంటలు పండించాలని ప్రార్థిస్తూ సంప్రదాయ బద్ధంగా నీటి విడుదల కార్యక్రమం నిర్వహించమని , రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని , సాగునీటి ద్వారా వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.



## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు



**గజ్వేల్, ఫిబ్రవరి 14 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. మొత్తం 20 వార్డులకు గాను బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని తన పట్టును నిరూపించుకుంది. పార్టీల వారీగా గెలుచుకున్న స్థానాలు: బీఆర్ఎస్: 11 వార్డులు, కాంగ్రెస్ : 07 వార్డులు, బీజేపీ : 01 వార్డు, స్వతంత్రులు : 01 వార్డు. 1. కప్ప మమత పోచయ్య, బీఆర్ఎస్,2. గోలి మమత సంతోష్, బీఆర్ఎస్,3. కాముని మురళి, బీఆర్ఎస్,4. రొట్టెల శ్రీనివాస్, బీజేపీ,5. మన్నే రూప వెంకటేష్, బీఆర్ఎస్,6. బొగ్గుల స్వప్న సురేష్, బీఆర్ఎస్,7. మన్నే విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్,8. ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్,10. కోట బాబు రాజు, బీఆర్ఎస్,11. కొలిచేలిమేల భవానీ, బీఆర్ఎస్,12. నరసింహా రెడ్డి, కాంగ్రెస్,13. మర్కంటి భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్,14. గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, కాంగ్రెస్,15. నక్క సంతోషి రాములు, కాంగ్రెస్,16. నాయిని సత్యలక్ష్మి, కాంగ్రెస్,17. కళ్యాణ్ కర్ పద్మా భాయి నర్సింగ రావు, బీఆర్ఎస్,18. మామిడి శ్రీదర్, బీఆర్ఎస్,19. గంగిశెట్టి చందన, బీఆర్ఎస్,20. అత్తెల్లి శ్ర లగెలుపు.

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దు



**– ఏవో: వెంకటేష్...**

**శంకరపట్నం:ఫిబ్రవరి14(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలంలోని పీఏసీఎస్ మరియు ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా రైతుకు సరిపడా అందుబాటులో ఉందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏవో వెంకటేష్ మండల రైతులకు సూచించారు. శుక్రవారం తాడికల్,మొలంగూర్,కొత్తగట్టు,ముత్తారం గ్రామాల్లో ఒక్కో గ్రామానికి 450 బస్తాల చొప్పున మొత్తం 1800 బస్తాల యూరియా రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని రైతులను కోరారు. మొబైల్ నెంబర్ లింకు లేని రైతులకు ఏఈవో లు ఆన్లైన్లో మొబైల్ నెంబర్ లింక్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆన్లైన్లో ఇబ్బంది ఉన్న రైతులకు సంబంధిత ఏఈఓ ల ద్వారా సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. రానున్న రెండు రోజుల్లో మరో వంద టన్నుల యూరియా వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని,రైతులు దిగులు చెందవద్దని ఏవో వెంకటేష్ పేర్కొన్నారు.

## క్రీడలు మానసిక ధైర్యాన్ని ఇస్తాయి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల:ఫిబ్రవరి 14 మన వార్త ప్రతినిధి**కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని వాసవి హై స్కూల్ లో నిర్వహించిన వార్షిక క్రీడోత్సవం-2026 కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా విచ్చేసి పాఠశాలలో క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల సతీష్, ప్యాక్స్ మాజీ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బొడ్డెల్లి భరత్, గోల్కొండ రాజు, అజయ్ రెడ్డి, చింటు, జలంధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు




**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, ఫిబ్రవరి 14 (మన వార్త ప్రతినిధి):**క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో కొనసాగుతున్న సిఎం కప్ 2025 పోటీలకు జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి అధికారులు, క్రీడాకారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌హామాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని, క్రీడలతో ప్రశాంతత అలవాటు అవుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలతో టీం వర్క్ ప్రాధాన్యత తెలుస్తుందని, కలిసి పని చేయడంతో ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలని తెలిపారు. ఒకసారి ప్రయత్నించి రాలేదని నిరుత్సాహపడకుండా సాధించే వరకు ఫలితం ఆశించకుండా ప్రయత్నిస్తూనే ఉండాలని తెలిపారు. సిఎం పోటీలలో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గ స్థాయి పోటీలను పూర్తి చేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, జిమ్నాస్టిక్స్, రూలర్ స్కేటింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, సైక్లింగ్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారం తక్కువగా ఉన్నప్పటికీ జిల్లాలో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఒలంపిక్స్ లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా సాధించవచ్చు అని, క్రీడాకారులు ఏకాగ్రతతో శిక్షణ పొంది క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవస్థాపకుడి కల

## వారసుడి విజయ ప్రస్థానం



**– సంస్కృతి 2026 వేడుకల్లో సిద్ధార్థ విద్యాసంస్థల 30 ఏళ్ల ఘనోత్సవం..**

**– ఆరు బ్రాంచ్‌లలో వేలాది విద్యార్థులు ప్రతిభ ప్రదర్శనలు..**

**కరీంనగర్,ఫిబ్రవరి 13 (మన వార్త ప్రతినిధి);**కరీంనగర్‌లోని 1996లో ప్రారంభమైన సిద్ధార్థ విద్యాసంస్థలు 30 ఏళ్ల విజయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని "సంస్కృతి-2026" పేరుతో శనివారం కరీంనగర్ లోని రంగినేని గార్డెన్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమక్షంలో ఈ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. విద్యార్థులు నాట్యాలు,డ్యాన్సులు,స్పీచ్‌లు,సంగీత ప్రదర్శనలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో వేదికను అలంకరించారు. "దివంగత దాసరి నిరసింహారెడ్డి వ్యవస్థాపకులు సమాజానికి మంచి విద్య అందించాలనే లక్ష్యంతో ఈ విద్యాసంస్థను స్థాపించారు. ప్రస్తుతం ఆయన కుమారుడు దాసరి శ్రీపాల్ రెడ్డి చైర్మన్ నాయకత్వంలో సంస్థ మరింత అభివృద్ధి దిశగా సాగుతోంది". జిల్లాలో ఆరు బ్రాంచ్‌లతో సుమారు 5000 మంది విద్యార్థులు,450 మంది సిబ్బందితో విద్యాసేవలను అందిస్తోంది. ఈ సందర్భంలో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ,చిన్నప్పటి నుంచే విద్యతో పాటు మంచి విలువలు నేర్చుకోవాలని,విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల ప్రోత్సాహం,ఉపాధ్యాయుల అంకితభావం కీలకమని అన్నారు. ఆయన అదనంగా పేర్కొన్నారు,తండ్రి దివంగత దాసరి నిరసింహారెడ్డి వ్యవస్థాపకులు కలలు గుర్తుచేసుకుంటూ,ఆయన ప్రతిపాదించిన దిశలో విజయ ప్రస్థానం కొనసాగుతున్నదని తెలిపారు. కార్యక్రమాన్ని డైరెక్టర్ దాసరి స్వప్న శ్రీపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన అష్టలక్ష్మి వైభవం,భక్త ప్రహ్లాద,రామాయణం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గత (SSC) ఫలితాల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. ఒక విద్యార్థి 584 మార్కులు సాధించగా,పరీక్షలకు హాజరైన 409 మందిలో 109 మంది 550కు పైగా మార్కులు సాధించారు. 288 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ఘన ఫలితాలు నమోదు చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అకడమిక్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ (AAP) అమలు చేస్తున్నారు. ఉదయం బోధన, మధ్యాహ్నం రచనా అభ్యాసం,సాయంత్రం పర్యవేక్షణలో అధ్యయనం నిర్వహిస్తూ చదువుతో పాటు క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నారు. శారీరక,మానసిక వికాసానికి ధ్యానం,వ్యాయామం,క్రీడలు,కరాటే శిక్షణ అందిస్తున్నారు. రెసిడెన్షియల్ విద్యార్థుల కోసం సెలవు దినాల్లో చలనచిత్ర ప్రదర్శనలు ఏర్పాటు చేసి ఇంటి వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దాసరి స్వప్న శ్రీపాల్ రెడ్డి,ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ఘనంగా పుల్వామా అమర జవాన్లకు ఘన నివాళులు



**మందమర్రి, ఫిబ్రవరి 14 (మన వార్త ప్రతినిధి):**పుల్వామా అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పట్టణానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్ ప్రస్తుత సింగరేణి ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గార్డ్ రాజేష్ పివ్హాల్ ఆయన సతీమణి రాణి పివ్హాల్ లు శనివారం పట్టణంలోని వారి నివాసంలో పుల్వామా అమర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరుల చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, భారతీయులకు నేడు విషాదకరమైన ఉద్వేగభరితమైన రోజు అని, దీనిని దేశ చరిత్రలో బ్లాక్ డే గా పిలుస్తారని తెలిపారు. ఫిబ్రవరి 14, 2019న జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో భారతీయ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్) కాన్వాయ్‌పై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి చేశారని, ఈ ఘోరమైన దాడిలో దేశానికి చెందిన 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 14న దేశవ్యాప్తంగా ప్రజలు పుల్వామా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారికి ఘన నివాళులు అర్పిస్తారని తెలిపారు. అమరవీరుల త్యాగాలు వృధా కావని, దేశ రక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న జవాన్‌ల సేవలు వెలకట్టలేనివన్నారు. పుల్వామాలో అమరులైన జవాన్‌లకు దేశ ప్రజలంతా రుణ పడి ఉంటారన్నారు. దేశ సరిహద్దులో రాత్రీపగలు తేడా లేకుండా అహర్నిశలు దేశ రక్షణ కోసం కాపలా కాస్తూ, ఉగ్రవాదుల చేతిలో హతమైన వీర జవాన్ల త్యాగం మరువలేనిదని, పాకిస్తానీ ఉగ్రమూకల దాడిలో వీరమరణం పొందిన అమర జవానుల సేవలను, అమర సైనికుల త్యాగాలను దేశ ప్రజలు ఎన్నటికీ మరవరని, వారి సేవలను దేశం స్మరించుకుంటుందని తెలిపారు.

## మొలంగూర్ విద్యార్థులకు సిల్వర్ మెడల్స్



**శంకరపట్నం:ఫిబ్రవరి 14(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇటీవల నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల హెచ్,ఎం,కంకణాల నీరజ తెలిపారు.పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చరితేష్ మరియు రిహర్షిని అనే విద్యార్థులు గవర్నమెంట్ నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల్లో సిల్వర్ మెడల్స్ సాధించారు.ఈ సందర్భంగా ఆ విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు అభినందించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులను పరామర్శించిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు , యాదగిరిగుట్ట పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శనివారం రోజు పరామర్శించారు. ప్రభుత్వ విప్ గా , ఉన్న ఆయన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించలేకపోయిన అభ్యర్థులను కలుసుకుని ధైర్యం చెప్పారు. ప్రజాసేవలో ఓటమి-విజయాలు సహజమని , పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే మనసు ఉంటే ఓటమి మనలను ఆపలేదు. ప్రజల నమ్మకాన్ని తిరిగి గెలుచుకునే దిశగా ముందుకు సాగాలని అన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పని చేస్తే భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెండు మున్సిపాలిటీల నాయకుల తోపాటు రాష్ట్ర కమిషనర్ బండ్రు శోభారాణి , కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.


## ఈనెల 16న నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం...



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్స్ లతో ప్రమాణ స్వీకరణ ఈనెల 16న చేయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం రోజు కలెక్టరేట్ లోని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ చాంబర్లో మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్స్ , మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికలో బాగంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు కలిసి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికకై ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 16న ప్రమాణస్వీకారం చేయనున్న వార్డు కౌన్సిలర్ల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని , వార్డు కౌన్సిల్స్ మొత్తం ప్రమాణ స్వీకారం చేయాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల ప్రకారం సమయ పాలన పాటించి ఉదయం 11 గంటలకు అందరూ సభ్యులు ఎన్నికైన వార్డు కౌన్సిలర్స్ ప్రమాణ స్వీకారం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రొసీజర్ ప్రకారం నిర్వహించాలని సూచన చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ మంచి వాతావరణంలో మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయాలని పేర్కొన్నారు. ఎన్నిక కై ఆథరైజ్ గా ఒక్కొక్క మున్సిపాలిటీకి ఒక్కొక అధికారిని నియమించడం జరిగిందని , భువనగిరి మున్సిపాలిటీ ఆథరైజ్డ్ ఆఫీసర్ గా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , పోచంపల్లి మున్సిపాలిటీ కి సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి , ఆలేరు మున్సిపాలిటీకి సంబంధించి ఆర్డీఓ కృష్ణారెడ్డి , చౌటుప్పల్ మున్సిపాలిటీకి ఆర్డీఓ శేఖర్ రెడ్డి , మోత్కూర్ మున్సిపాలిటీకి సంబంధించి అడిషనల్ డిఆర్డీఓ సురేష్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి , హరినాథ్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల16న ప్రజావాణి కార్యక్రమం రద్దు...



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14** మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున , ఈనెల 16వ తేదీ సోమవారం రోజున నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంత రావు నెడోక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఉన్నత విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



**- టెన్త్ పరీక్షలకు సంసిద్ధులు కావాలి...**

**- మానకొండూర్ ఎమ్మెల్యే: డాక్టర్ కవ్వంపల్లి....**

**మానకొండూర్/శంకరపట్నం ఫిబ్రవరి14(మనవార్త ప్రతినిధి)** ఉన్నత విద్యలో రాణించే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శనివారం ఆయన తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహం బాలికలతో మాట్లాడారు.విద్యార్థినీ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉన్నత విద్య వారధి వంటిదని,విద్యార్థులకు కీలమైన పదో వార్షిక పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఇందుకు విద్యార్థులు చదువుపై దృష్టి సారించి పరీక్షల్లో రాణించాలన్నారు.వార్షిక పరీక్షకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని,అత్యంత కీలకంగా మారిన ఈ కొద్ది రోజులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు అవగాహనతో ప్రణాళికాబద్ధంగా చదవాల్సిన అవసరం ఉందన్నారు.మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయుల సలహాలు,సూచనలు తీసుకోవాలని ఆయన సూచించారు.గణితంలో ఎక్కువ మార్కులు సాధించేందుకు అవకాశాలు ఎక్కువన్నారు.అయితే చాలా మంది విద్యార్థులు గణతశాస్త్రమంటేనే బెంబేలెత్తిపోతుంటారని,విద్యార్థులు భయాన్ని వీడి గణితంపై శ్రద్ధ పెట్టాలన్నారు.సూత్రాలతో సాధన చేస్తే గణితంలో ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.ఇప్పటికైనా విద్యార్థులు పదవ తరగతి పరీక్షల కోసం కష్టపడి చదివాలని ఆయన కోరారు.పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధిస్తే నగదు రివార్డుతోపాటు బట్టలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

## అజ్ఞానపు చీకట్లను తొలగించేది విజ్ఞానం

**-మండల విద్యాధికారి కృష్ణ హారి...**

**-ఘనంగా విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ఫ్రీ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం...**



**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:14**పూల్వామా ఘటనలో చనిపోయిన జవాన్ లకు రెండు నిమిషాల పాటు మౌనం అజ్ఞానమనే చీకట్లను తొలగించేది విజ్ఞానమని అట్టి విజ్ఞానం విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం లో అందుతుందని ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణ హరి అన్నారు. శనివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం లో ఫ్రీ ప్రైమరీ, ప్రైమరీ స్కూల్ 28 వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి . కార్యక్రమానికి ముందు పూల్వామా ఘటనలో చనిపోయిన జవాన్ లకు రెండు నిమిషాల పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు తల్లి దండ్రులు, విద్యార్థులు మౌనం పాటించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కృష్ణహరి హాజరై మాట్లాడుతూ ఫ్రీ ప్రైమరీ, ప్రైమరీ స్థాయిలో విద్యార్థులు ఇంత చక్కని కళా ప్రదర్శన చేయడం హర్షించదగినదని అన్నారు.వేదిక మీద ఎలాంటి అణుకువ లేకుండా నృత్యాలు చేయడం చాలా అభినందనీయమన్నారు. చిన్నపిల్లలకు అన్నం తిన పెట్టే రాత్రి సమయంలో సెల్ ఫోన్లు ఇవ్వకూడదని వారికి అరుభయట ప్రకృతి అందాలను సూర్య చంద్రులను నక్షంత్ర సమూహం గురించి తెలియజేయాలని అలా చేయడం వల్ల పిల్లలు ప్రకృతిని ఆస్వాదిస్తారన్నారు.చిన్నపిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వడం వల్ల మేధస్సు తగ్గడంతో పాటు అనేక ఆనార్థాలకు గురి అవుతున్నారని ఆనారోగ్యం బారీనపడుతున్నారన్నారు అదేవిధంగా కుటుంబ సభ్యులు పిల్లలతో కలిసి ప్రతి నిత్యం సామూహిక భోజనాలు చేయడం వల్ల కుటుంబ జీవన విధానం అలవడు తుందని కుటుంబ జీవనం మెరుగుపడుతుందన్నారు, అనంతరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కుబేర స్వామి మాట్లాడుతూ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నత విద్యను అందిస్తుందన్నారు, విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలకు ఉత్తమ విద్యార్థులుగా క్రీడాకారులుగా తీర్చిదిద్దుతుందని వారు కొనియాడారు, ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వివిధ ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగ రంగాలలో స్థిరపడ్డారని వారు గుర్తు చేశారు, వార్షికోత్సవం సందర్భంగా ప్రీ ప్రైమరీ ప్రైమరీ తరగతులకు చెందిన విద్యార్థులు చేసిన నృత్యాలు వార్షికోత్సవ వేడుకలకు హాజరైన వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం లతీఫ్, నహీమ, పాఠశాల ప్రిన్సిపాల్ శరత్, సంతోష్, లీనా తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే క్యాతనపల్లి రెండవ వార్డులో విజయం

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, 2వ వార్డు ఇంచార్జ్ మార్త మారుతి...**

**మంచిర్యాల, ఫిబ్రవరి 14 (మన వార్త ప్రతినిధి):**ఇటీవల జరిగిన క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 2వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆదేశాలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి పని చేసి, సమిష్టిగా కృషి చేయడం తోనే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుల్లూరి



తిరుమల - కళ్యాణ్ లు విజయం సాధించారని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, 2వ వార్డ్ ఇంచార్జ్ మార్త మారుతి శనివారం ప్రకటనలో తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుల్లూరి తిరుమల - కళ్యాణ్ గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తనపై నమ్మకం ఉంచి, క్యాతనపల్లి మున్సిపాలిటీ 2వ వార్డు అభ్యర్థి తిరుమల కళ్యాణ్ గెలుపు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు కౌన్సిలర్ గా పుల్లూరి తిరుమల - కళ్యాణ్ 82 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా జ్యోతి నగర్, తిలక్ నగర్, కనకదుర్గ కాలనీ ప్రాంతాల ప్రజలు చూపిన విశ్వాసానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విజయంలో నందిని కృష్ణ పాత్ర విశేషమని కొనియాడారు. అదేవిధంగా గత 15 రోజులుగా రాత్రింబగళ్లు శ్రమించిన పుల్లూరి సుధాకర్, భోగి శ్రీనివాస్, గాంధారి చంద్రమోహన్, చాంద్ పాషా, ఆత్మకూరి రవి, గుడిసెల తిరుపతి, పంబాల రవి, తుంగ వెంకటేష్, గిరిపల్లి పోషం, మేడిపట్ల సతీష్, జంగంపల్లి బానేష్, యువకులు పవన్ కుమార్, ఆత్మకూరు శ్రీనివాస్, రామిల్ల విష్ణు, కొప్పర్తి అభిరామ్, చిప్పకుర్తి కిరణ్ కుమార్, అరుణ్ కుమార్ అందించిన సహకారం అమూల్యమన్నారు. కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి, ఓటు వేసిన ప్రతి ఓటరును కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పారదర్శక పాలన అందించడమే లక్ష్యమని తెలిపారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా గాజుల ముఖేష్ గౌడ్



**మంచిర్యాల, ఫిబ్రవరి 14 (మన వార్త ప్రతినిధి):**ఇటీవల వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్ లో విజయం సాధించిన 57 వ డివిజన్ కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్ ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నుకోవడం జరిగిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో కార్పొరేషన్ 57వ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందిన బిజెపి అభ్యర్థి గాజుల ముఖేష్ గౌడ్ ను ముందుగా శాలువాతో ఘనంగా సన్మానించి, అనంతరం ఆయనను బిజెపి ఫ్లోర్ లీడర్ గా ఎన్నుకున్నారు. అదేవిధంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో బిజెపి అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన 58వ డివిజన్ కార్పొరేటర్ బొట్ల అనిత, 4వ డివిజన్ కార్పొరేట్ తోటపల్లి రాజేశ్వరి, 6వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత రాకేష్ లతోపాటు జిల్లాలోని లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ 1వ అవార్డు కౌన్సిలర్ బుద్ధే సిద్ధార్థ, చెన్నూరు మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ గర్రెపల్లి శాంత రాణి, 18వ వార్డు కౌన్సిలర్ ఏతం శివకృష్ణ లను శాలవాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రఘునాథ్, వెంకటేశ్వర్ గౌడ్ లు మాట్లాడుతూ, నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజా సమస్యలపై కౌన్సిల్లో గళం విప్పి, ప్రజల సమస్యల పరిష్కారానికి, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకాశవాణి కొత్తగూడెం ప్రసార మాధ్యమంలో ఉత్తమ రైతు గాదె నర్సిరెడ్డి

**- భారత ప్రజాసేవ ప్రసార మాధ్యమం ద్వారా రైతు సోదరులకు పలు సూచనలు...**
**- రేడియో ప్రసారాలతో యువ రైతులకు పలు సలహాలు, సూచనలు ...**

**బూర్గంపాడు, మన వార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆకాశవాణి రేడియో కొత్తగూడెం కేంద్రం నందు ఉత్తమ రైతుల సన్మానం ఘనంగా జరిగింది. రేడియో స్టేషన్ సిబ్బంది కొలిపాక శంకర్రావు, కె వి కె.టి.భరత్, డీఈవో,బాబురావు.




తదితర జిల్లా వ్యవసాయ అధికారులు సమక్షంలో ఉత్తమ రైతులతో చిట్ చాట్ కార్యక్రమం జరిగింది. రైతు సోదరులకు,యువ రైతులకు పలు సలహాలు,సూచనలు భారత ప్రజాసేవ ప్రసారం మాధ్యమం ప్రసార భారతి కిసాన్ వాణి, రేడియో కిసాన్ దివస్ కార్యక్రమం ద్వారా రైతులకు మేలైన దిగుబడులు సాధించేందుకు మెలకువలను ప్రసారం చేస్తూ, సాంకేతిక పరిజ్ఞానం పెరగటంతో రేడియో ప్రసారాల్లో విప్లవాత్మక మార్పులు రావడం ప్రజలకు సమాచార సేకరణ సులభతరం కావడంతో ప్రజల సందేహాలను తీర్చడంలో రేడియో ప్రసారాలు చాలా ముఖ్య పాత్ర పోషిస్తున్నట్లు ఉత్తమ రైతు గాదె నర్సిరెడ్డి పేర్కొన్నారు. రేడియో ప్రసారాలను ప్రజలు వీక్షిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రేడియో ప్రసారాల్లో వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలు ప్రసారం చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం ను కొనియాడుతూ, రేడియో సిబ్బందికి మరియు వ్యవసాయ అధికారులకు ముందస్తు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక విద్య ప్రజాస్వామీకరణే డిటియు లక్ష్యం




**వేములవాడ ఫిబ్రవరి 14 (మన వార్త)**సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ధర్మ టీచర్ యూనియన్(ఋఖ) జిల్లా కమిటీ ఏర్పాటుకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ గా సంపతి రమేష్, కో కన్వీనర్లుగా గొట్టేముక్కుల శేఖర్ మరియు మల్యాల రామస్వామి, జిల్లా కోశాధికారిగా కమలాకర్, వర్కింగ్ కన్వీనర్ గా గొర్రె రాజలింగం, గౌరవధ్యక్షులుగా మారంపల్లి రాజయ్య మహిళా కో కన్వీనర్లుగా డి. సుజాత మరియు టీ. సంగీత ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం డిటియు జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ పూలే దంపతుల విద్యా ఉద్యమాన్ని ముందుకు నడిపించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపైన ఉంది. అంబేద్కర్ సమానత్వ భావజాలం మరియు భారత రాజ్యాంగ విలువలతో విద్యారంగం ముందుకెళ్ళినప్పుడు అందరికీ నాణ్యమైన విద్య అందుతుంది. అప్పుడే పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది. అసమానతలతో కూడిన భారతీయ సమాజంలో విద్యను ప్రజాస్వామికరించాలనే లక్ష్యంతో ధర్మ టీచర్ యూనియన్ ముందుకు నడుస్తుందని పిలుపునిచ్చారు.

## ఉద్యోగ సంఘాల కోరిక మేరకు సోమవారం పాఠశాలలకు సెలవు



**వాజేడు పిబ్రవరి 14 మనవార్త** ఉపాధ్యాయ సంఘాల కోరిక మేరకు వాజేడు మండల విద్యా శాఖ అధికారి తెజావత్ వేంకటేశ్వరావు మండలంలోని పిబ్రవరి 16 సోమవారం రోజున పాఠశాలలకు సెలవు ఇస్తున్నట్లు అదేశాలు జరిచేశారు.మహాశివరాత్రి ఉత్సహల సందర్భంగా సోమవారం రోజున శివాలయలలో జాగరణ,పూజలు ఉండడంతో ఎటీఫ్,యుటిఎఫ్,ఎటీఎ, ఎటిఎ,ఎస్టీయు,పిఆర్టియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండల విద్యా శాఖ అధికారి కార్యాలయంలో శనివారం రోజున దరఖాస్తు చేయడంతో ఉపాధ్యాయ సంఘాల కోరిక మేరకు ఎంఈఓ తెజావత్ వేంకటేశ్వరావు పిబ్రవరి 16 సోమవారం రోజున మండలంలోని పాఠశాలలకు సెలవు దినంగా అదేశించారు.

## పుల్వామా దాడిలో మరణించిన వీర సైనికులకూ హరి హర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన నివాళులు



**వేములవాడ ఫిబ్రవరి 14 (మన వార్త)**వేములవాడ హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు ఫిబ్రవరి 14 పుల్వామా దాడిలో మరణించిన వీర సైనికులకు ఘన నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పుల్వామా దాడిలో మరణించిన వీర సైనికులకు హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు అనంతరం వారు చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ సైనికులకు హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వీర సైనికులను గుర్తు చేసుకుంటూ వారికి ప్రగాఢ సానుభూతి అందించారు అమర సైనికుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారూ అనంతరం వారి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తులు వెలిగించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 14 ని బ్లాక్ డే గా ప్రకటించినందున అమర వీర సైనికుల కోసం బ్లాక్ డే ని మనందరం పాటించాలని ఈ సందర్భంగా హరిహర చారిటబుల్ ట్రస్ట్ వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హరిహర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బండ వేణు, వైస్ చైర్మన్ చేకూర్తి నవీన్, ప్రధాన కార్యదర్శి సింహాచలం హరీష్, కోశాధికారి రమేష్, ముఖ్య సలహాదారుడు ఓదెల నరేష్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు

## దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం పోలీసుల నివాళులు



**శ్రీకాకుళం,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ కేవీ రమణ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించిన మహానుభావుడు సంజీవయ్య అని పేర్కొన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ప్రజాసేవలో నిబద్ధత, నిజాయితీ, సామాజిక న్యాయం పట్ల ఆయన చూపిన కట్టుబాటు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. సంజీవయ్య జయంతి సందర్భంగా పోలీసు సిబ్బంది ఆయన జీవిత విశేషాలను స్మరించుకున్నారు. సామాజిక సమానత్వం, ప్రజాసేవ భావనలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శేషాద్రి, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో మరణించిన వీర సైనికులకు ఘన నివాళులు




**చిన్న శంకరంపేట,ఫిబ్రవరి 14 ( మన వార్త ప్రతినిధి)** ఫిబ్రవరి 14న పుల్వామా దాడిలో మరణించిన వీర సైనికులకు చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో సర్పంచ్ నాగభూషణం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు, వీర సైనికులు చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ సైనికులకు తగాడ సానుభూతిని తెలిపారు అనంతరం అమర సైనికుల కోసం వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మనం పాటించారు అనంతరం కుబోతులను వెలిగించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఫిబ్రవరి 14న బ్లాక్ డేగా పరిగణించాలని అమరవీర సైనికుల కోసం బ్లాక్ డే ని మనందరం పాటించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో నాలుగు పోర్టులు లోక్‌సభలో కేంద్రం వెల్లడి



**న్యూఢిల్లీ,** ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు కీలక పోర్టులు ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. రాష్ట్ర సముద్ర తీరాభివృద్ధి, ఎగుమతుల ప్రోత్సాహం, పారిశ్రామిక వృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్టులు చేపట్టినట్లు తెలిపింది. నిర్మాణంలో ఉన్న పోర్టుల్లో శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్టు, కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం పోర్టు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోని రామాయపట్నం పోర్టు, కాకినాడలోని ఎస్ఈజెడ్ పోర్టు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రానికి సముద్ర మార్గ రవాణా సదుపాయాలు గణనీయంగా పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు.పోర్టు ఆధారిత మౌలిక వసతుల అభివృద్ధి దిశగా మెకానైజేషన్, డిజిటలైజేషన్, డ్రెడ్జింగ్ పనులు చేపడుతున్నారు. సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. రైల్వే, రహదారి కనెక్టివిటీ అప్‌గ్రేడ్లతో పోర్టులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేసే చర్యలు కొనసాగుతున్నాయి.ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పెట్టుబడులు పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు విస్తరించే అవకాశముందని కేంద్రం పేర్కొంది. రాష్ట్రాన్ని పోర్టు ఆధారిత ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ పనులు సాగుతున్నాయని వెల్లడించింది.

## తిరుపతి లడ్డూ అంశంపై నెల్లూరులో పొర్లుడు దండాల కార్యక్రమం



**నెల్లూరు,** తిరుపతి లడ్డూలో జరిగిన కల్తీ ఘటన కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని పేర్కొంటూ, దీనిపై ప్రతి హిందువు స్పందించాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు నెల్లూరులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జనసేన జిల్లా సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో పొర్లుడు దండాల కార్యక్రమం చేపట్టారు. శనివారం ఉదయం 8 గంటలకు శ్రీ రాజరాజేశ్వరీ దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం మాగుంట లేయవుట్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం వరకు సుమారు 4.5 కిలోమీటర్ల దూరం సాగింది. గోవింద నామస్మరణల మధ్య నూనె మల్లికార్జున యాదవ్ పొర్లుడు దండాలు పెట్టారు. వందలాది భక్తులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ సనాతన ధర్మ రక్షణలో జనసేన నాయకులు ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. తిరుపతి లడ్డూ అంశంపై నిజానిజాలు వెలికితీయాలని, భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తి భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం నెల్లూరులో చర్చనీయాంశమైంది. కార్యక్రమం శాంతియుతంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల విశ్వాసాలకు భంగం కలిగించే ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పాల్గొన్నవారు కోరారు.

## చేతబావి నీరు సహజ స్వచ్ఛతకు ప్రతీక, ఆరోగ్యానికి మూలాధారం



**డెస్క్,** గ్రామీణ జీవితానికి ప్రాణాధారం చేతబావి నీరు ఒకప్పుడు ప్రతి గ్రామంలోనూ ప్రధాన తాగునీటి వనరుగా ఉండేదని పెద్దలు గుర్తుచేస్తున్నారు. ఇంటి పక్కనే ఉన్న బావి నుంచి బకెట్‌తో నీరు తీసుకోవడం గ్రామీణ జీవనంలో సాధారణ దృశ్యమని చెబుతున్నారు. చెరువులు, వాగులు ఎండిపోయినా చేతబావి నీరు కుటుంబాలకు ఆధారంగా నిలిచేదని పేర్కొంటున్నారు. ఈ నీరు కేవలం అవసరమే కాదు, ఒక సంస్కృతి భాగమని నిపుణులు అంటున్నారు. సహజ శుద్ధి, భూగర్భ జలాల ప్రాధాన్యం భూమిలోకి జొరబడే వర్షపు నీరు సహజంగా వడపోతకు లోనై భూగర్భ జలాలుగా మారుతుందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. చేతబావి ద్వారా తీసే నీరు సహజంగా చల్లగా, తేలికగా ఉండటానికి ఇదే కారణమని పేర్కొంటున్నారు. అయితే ప్రస్తుతం రసాయనాల వినియోగం, కాలుష్యం కారణంగా కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల నాణ్యత తగ్గుతున్నదని హెచ్చరిస్తున్నారు.– ఆరోగ్య పరంగా జాగ్రత్త అవసరం చేతబావి నీరు స్వచ్ఛంగా కనిపించినప్పటికీ, కాలుష్యం లేదా సూక్ష్మజీవుల కలుషితం ఉండే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. తాగునీటిగా వినియోగించే ముందు నీటిని మరిగించడం లేదా శుద్ధి చేయడం మంచిదని చెబుతున్నారు. బావి చుట్టూ పరిశుభ్రత పాటించడం, చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని సూచిస్తున్నారు. నీటి సంరక్షణలో ప్రజల బాధ్యత భూగర్భ జలాల స్థాయి పడిపోతున్న నేపథ్యంలో చేతబావుల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులు, నీటి వినియోగంలో మితవాదం పాటిస్తే భవిష్యత్తు తరాలకు కూడా స్వచ్ఛమైన నీరు అందుతుందని పేర్కొంటున్నారు. చేతబావి నీరు ఒక ప్రకృతి వరం; దాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## మిరపకాయ బజ్జీలు రుచిలో కారం, సాయంత్రపు తిండికి రాజు



**డెస్క్,** మిరపకాయ బజ్జీలు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రాచుర్యం పొందిన వీధి ఆహారాల్లో ఒకటిగా నిలిచాయి. సాయంత్రం వేళల్లో టీ దుకాణాల ముందు వేడివేడిగా వేస్తున్న బజ్జీల వాసనే ఆకలిని రేపుతుందని ఆహార ప్రియులు చెబుతున్నారు. పెద్ద మిరపకాయలను పిండి మిశ్రమంలో ముంచి నూనెలో వేయించడం ద్వారా తయారయ్యే ఈ వంటకం కారం, క్రంచ్ కలయికతో ప్రత్యేక రుచిని అందిస్తుందని పేర్కొంటున్నారు. రుచికి కారణం ఏమిటి మిరపకాయ బజ్జీలలో ఉపయోగించే మిరపకాయలు సాధారణంగా తక్కువ కారం ఉన్న ప్రత్యేక రకమైనవని వ్యాపారులు చెబుతున్నారు. పిండి మిశ్రమంలో శనగపిండి, ఉప్పు, కారం, సోడా కలిపి తయారు చేయడం వల్ల బజ్జీ బయటపక్క కరకరలాడుతూ, లోపల మృదువుగా ఉంటుందని పేర్కొంటున్నారు. కొన్నిచోట్ల ఉల్లిపాయ, నిమ్మరసం, చట్నీ కలిపి వడ్డించడం ప్రత్యేకతగా మారిందని చెబుతున్నారు.– ఆరోగ్య పరంగా జాగ్రత్త అవసరం మిరపకాయ బజ్జీలు రుచికరమైనవే అయినప్పటికీ, అవి నూనెలో వేయించిన వంటకాలు కావడంతో తరచుగా ఎక్కువగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అధిక నూనె వినియోగం, మళ్లీ మళ్లీ వేడి చేసిన నూనె వాడకం గుండె సంబంధిత సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ఎసిడిటీ, గ్యాస్ సమస్యలున్నవారు పరిమితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. సాంస్కృతిక అనుభవంగా నిలిచిన వంటకం పండుగలు, జాతరలు, వర్షపు రోజుల్లో మిరపకాయ బజ్జీలు ఒక ప్రత్యేక అనుభవంగా మారాయని ప్రజలు చెబుతున్నారు. కుటుంబంతో, మిత్రులతో కలిసి వేడివేడిగా బజ్జీలు తినడం అనేక జ్ఞాపకాలను మిగుల్చుతుందని పేర్కొంటున్నారు. పరిమితంగా, శుభ్రమైన వాతావరణంలో తయారైన బజ్జీలు తీసుకుంటే రుచితో పాటు ఆనందాన్ని కూడా అందిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## చెక్క కుర్చీ సరళతలో సౌందర్యం, ఉపయోగంలో నిలకడ



**డెస్క్,** చెక్క కుర్చీ ఒకప్పుడు ప్రతి ఇంట్లోనూ కనిపించే సాధారణ గృహోపకరణంగా ఉండేదని పెద్దలు గుర్తుచేస్తున్నారు. గ్రామాల్లో, పాఠశాలల్లో, కార్యాలయాల్లో చెక్క కుర్చీలే ఎక్కువగా ఉపయోగించేవారని చెబుతున్నారు. ప్లాస్టిక్, లోహ ఫర్నిచర్ విస్తరించిన ఈ కాలంలో కూడా చెక్క కుర్చీకి ఉన్న గౌరవం తగ్గలేదని నిపుణులు పేర్కొంటున్నారు. సరళమైన రూపం, బలమైన నిర్మాణం దీనికి ప్రత్యేకతగా నిలుస్తున్నాయని అంటున్నారు.– దృఢత్వం, దీర్ఘకాల వినియోగం మంచి నాణ్యత కలిగిన కలపతో తయారైన చెక్క కుర్చీలు సంవత్సరాల తరబడి ఉపయోగపడతాయని కార్పెంట్రీ నిపుణులు చెబుతున్నారు. తక్కువ సంరక్షణతోనే ఎక్కువకాలం నిలిచే గుణం చెక్క ఫర్నిచర్‌కు ఉందని పేర్కొంటున్నారు. కాలక్రమంలో చిన్నపాటి మరమ్మతులతో మళ్లీ కొత్తలా మార్చుకోవచ్చని, ఇది దీర్ఘకాలిక పెట్టుబడిగా మారుతుందని చెబుతున్నారు. ఆరోగ్య పరంగా కూడా అనుకూలం సరైన ఎత్తు, సరైన వెనుకనివ్వడం ఉన్న చెక్క కుర్చీలు వెన్నునొప్పి తగ్గించడంలో సహాయపడతాయని వైద్యులు సూచిస్తున్నారు. చెక్క సహజ పదార్థం కావడంతో శరీరానికి హానికరమైన రసాయనాల ప్రభావం తక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు. చదువు, కార్యాలయ పనులు చేసే వారికి బలమైన, స్థిరమైన కుర్చీ అవసరమని నిపుణులు అంటున్నారు. సౌందర్యానికి ప్రతీక చెక్క కుర్చీలు ఇంటి అలంకరణలో కూడా ప్రత్యేకమైన ఆకర్షణ కలిగిస్తాయని ఇంటీరియర్ నిపుణులు చెబుతున్నారు. సాంప్రదాయ డిజైన్‌లతో చేసిన కుర్చీలు ఇంటి వాతావరణానికి శోభను తీసుకువస్తాయని పేర్కొంటున్నారు. ఆధునిక రూపకల్పనలతో కూడా చెక్క కుర్చీలు అందంగా మలచవచ్చని చెబుతున్నారు. కాలం మారినా, చెక్క కుర్చీ తన సొంత విలువను నిలబెట్టుకుంటూ గృహ జీవితంలో ఒక స్థిరమైన భాగంగా కొనసాగుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## చెరువులో ఈత ఆనందం, ఆరోగ్యం

### కానీ జాగ్రత్త తప్పనిసరి



**డెస్క్,** గ్రామీణ బాల్యానికి మధుర జ్ఞాపకం చెరువులో ఈత కొట్టడం ఒకప్పుడు గ్రామీణ బాల్యంలో సాధారణ అనుభవంగా ఉండేదని పెద్దలు గుర్తుచేస్తున్నారు. వేసవి సెలవుల్లో స్నేహితులతో కలిసి చెరువులోకి దూకి ఈత కొట్టడం అనేక జ్ఞాపకాలను మిగుల్చేదని చెబుతున్నారు. ప్రకృతి మధ్యలో నీటిలో గడిపే ఆ సమయం శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని కలిగించేదని పేర్కొంటున్నారు. ఆరోగ్యానికి లాభాలు ఈత శరీరానికి పూర్తి వ్యాయామంగా పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. చేతులు, కాళ్లు, వెన్ను కండరాలు బలపడటంతో పాటు ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుందని సూచిస్తున్నారు. చెరువులో ఈత కొట్టడం వల్ల అలసట తగ్గి శరీరానికి చల్లదనం లభిస్తుందని పేర్కొంటున్నారు. పిల్లలు, యువతకు ఈత మంచి శారీరక దృఢత్వాన్ని అందిస్తుందని నిపుణుల అభిప్రాయం.– ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు చెరువులో ఈత కొట్టేటప్పుడు ప్రమాదాలను నిర్లక్ష్యం చేయకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. లోతు తెలియక దూకడం, ఒంటరిగా ఈత కొట్టడం ప్రమాదకరమని చెబుతున్నారు. అలాగే కలుషితమైన నీటిలో ఈత కొట్టడం వల్ల చర్మ వ్యాధులు, కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నపిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే ఈత కొట్టాలని చెబుతున్నారు. జాగ్రత్తలతోనే సురక్షిత ఆనందం ఈతకు ముందు నీటి లోతు తెలుసుకోవడం, ప్రమాద సూచనలు గమనించడం అవసరమని నిపుణులు చెబుతున్నారు. చెరువు నీరు పరిశుభ్రంగా ఉందో లేదో చూసుకోవాలని సూచిస్తున్నారు. ఈత రాకపోతే లోతైన ప్రాంతాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. సరైన జాగ్రత్తలు పాటిస్తే చెరువులో ఈత ఆరోగ్యాన్ని పెంచే, ఆనందాన్ని ఇచ్చే అనుభవంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కవాసకీ నింజా బైక్‌లపై రూ. 2.50 లక్షల వరకు భారీ తగ్గింపు



**న్యూఢిల్లీ** జపాన్‌కు చెందిన ద్విచక్ర వాహన తయారీ సంస్థ కవాసకీ ఇండియా ఫిబ్రవరి నెలకు గానూ తన నింజా శ్రేణి బైక్‌లపై భారీ తగ్గింపులను ప్రకటించింది. ఎంపిక చేసిన నింజా 650, నింజా 500, నింజా 300 మోడళ్లపై రూ. 2.50 లక్షల వరకు నగదు తగ్గింపుతో పాటు కొన్ని ఉచిత ఉపకరణాలు కూడా అందిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఈ ప్రత్యేక ఆఫర్లు ఫిబ్రవరి 28 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి.కొత్త ఇంధన ప్రమాణాలకు అనుగుణంగా లేని పాత నిల్వలను ఖాళీ చేయడమే ఈ ఆఫర్ల ప్రధాన ఉద్దేశమని సమాచారం. ప్రస్తుతం అమల్లోకి వస్తున్న ఇంధన నిబంధనలకు సరిపోని మోడళ్లను విక్రయించేందుకు సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రీమియం శ్రేణి బైక్‌లను కొనుగోలు చేయాలనుకునే యువతకు ఇది మంచి అవకాశంగా మారింది.అయితే ఈ తగ్గింపులు అన్ని మోడళ్లకు వర్తించవు. కేవలం ఎంపిక చేసిన నింజా శ్రేణి బైక్‌లపైనే ఈ సదుపాయం ఉంటుంది. తాజా సాంకేతికత కంటే పనితీరు, బ్రాండ్ విలువకు ప్రాధాన్యం ఇచ్చే వినియోగదారులకు ఈ ఆఫర్ ప్రయోజనకరంగా ఉ ండనుంది. ఆసక్తి ఉన్నవారు సమీప విక్రయ కేంద్రాలను సంప్రదించాలని సంస్థ సూచించింది.

## టాటా ఏఐఏ నుంచి రెండు కొత్త పథకాలు..





**హైదరాబాద్** ప్రముఖ బీమా సంస్థ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ పెట్టుబడిదారులను దృష్టిలో ఉంచుకుని రెండు కొత్త పథకాలను ప్రారంభించింది. దీర్ఘకాలిక సంపద సృష్టితో పాటు కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే విధంగా రూపొందించిన ఈ పథకాలలో పెట్టుబడి పెట్టేందుకు ఫిబ్రవరి 16ను చివరి తేదీగా సంస్థ ప్రకటించింది. పెట్టుబడితో పాటు బీమా రక్షణ కూడా అందించడం ఈ పథకాల ప్రత్యేకతగా నిలుస్తోంది.సంపద పెంపు లక్ష్యంగా విలువ ఆధారిత ఈక్విటీ పెట్టుబడి విధానంతో ఈ రెండు పథకాలు రూపొందించబడ్డాయి. ఒకటి విలువ సూచీ ఆధారిత వృద్ధి పథకం కాగా, మరొకటి విరమణ అనంతర అవసరాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పెన్షన్ పథకం. మార్కెట్‌లోని వివిధ రంగాలకు చెందిన పెద్ద, మధ్యతరహా, చిన్న సంస్థల వాటాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా దీర్ఘకాలంలో మెరుగైన లాభాలను అందించడమే లక్ష్యంగా సంస్థ తెలిపింది. ఈ పథకాలలో కనీసంగా నెలకు రెండు వేల నుంచి మూడు వేల రూపాయల వరకు పెట్టుబడితో ప్రారంభించవచ్చు. ఒకేసారి పెట్టుబడి పెట్టే వారికి సంవత్సరానికి కనీసం ఇరవై నాలుగు వేల నుంచి ముప్పై వేల రూపాయల వరకు పెట్టుబడి అవసరం ఉంటుంది. ప్రారంభ దశలో యూనిట్ ధర పది రూపాయలుగా నిర్ణయించారు. విలువ సూచీ పథకం ముఖ్యంగా పిల్లల విద్య, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలు వంటి దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. మరోవైపు పెన్షన్ పథకం విరమణ అనంతరం స్థిరమైన ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ఉంది. ఈ రెండు పథకాలలో పెట్టుబడి చేసిన మొత్తంపై లాభాలతో పాటు బీమా రక్షణ కూడా వర్తిస్తుంది.పన్ను చట్టాల ప్రకారం నిర్దిష్ట నిబంధనల కింద పన్ను మినహాయింపు ప్రయోజనాలు కూడా పొందవచ్చని సంస్థ తెలిపింది. మార్కెట్ ఆధారిత లాభాలను ఆశిస్తూ, అదే సమయంలో కుటుంబ భద్రతను కూడా కోరుకునే పెట్టుబడిదారులకు ఈ పథకాలు అనుకూలంగా ఉంటాయని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

## కొత్త ఆధార్ కార్డులు రానున్నాయి కనిపించని వివరాలు




**న్యూఢిల్లీ** దేశవ్యాప్తంగా గుర్తింపు పత్రంగా వినియోగంలో ఉన్న ఆధార్ కార్డులో కీలక మార్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ శ్రీకారం చుట్టింది. ఆధార్ ఫోటోకాపీల దుర్వినియోగంతో పెరుగుతున్న సైబర్ మోసాలను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ప్రస్తుతం ఆధార్ కార్డుపై చిరునామా, పుట్టిన తేదీ, తండ్రి పేరు వంటి వ్యక్తిగత వివరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ వివరాలను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తులో జారీ చేసే కొత్త కార్డులపై సున్నితమైన సమాచారాన్ని తగ్గించాలని నిర్ణయించారు.నివేదికల ప్రకారం, ఇకపై కొత్తగా ఇచ్చే ఆధార్ కార్డుపై కేవలం ఫోటో మరియు త్వరిత స్పందన సంకేతం మాత్రమే కనిపించేలా మార్పులు చేయనున్నారు. వ్యక్తిగత వివరాలు కార్డుపై ముద్రించబడవు. దీని ద్వారా ఎక్కడ పడితే అక్కడ ఆధార్ ప్రతులు ఇవ్వడం వల్ల కలిగే ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు. కార్డుపై ఉండే త్వరిత స్పందన సంకేతాన్ని స్కాన్ చేయడం ద్వారా బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు అవసరమైన వివరాలను ధృవీకరించుకోగలవు. ఈ విధానంతో వ్యక్తిగత గోప్యతకు మరింత భద్రత లభిస్తుందని అధికారులు తెలిపారు.అదేవిధంగా ఆధార్ సేవలకు సంబంధించిన మొబైల్ అనువర్తనంలో కూడా పలు సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చారు. వేలిముద్రలను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా మళ్లీ ప్రారంభించడం, చిరునామా వంటి వివరాలను సవరించడం, డిజిటల్ రూపంలో ఆధార్‌ను వినియోగించడం వంటి సేవలను వినియోగదారులు సులభంగా పొందవచ్చు.ఆధార్ ప్రతుల దుర్వినియోగాన్ని పూర్తిగా అడ్డుకునే దిశగా ఈ మార్పులను త్వరలోనే అమలు చేయనున్నట్లు సంస్థ వర్గాలు తెలిపాయి. గత సంవత్సరం చివరి నుంచే ఈ మార్పులకు సంబంధించి సన్నాహాలు కొనసాగుతున్నాయని సమాచారం.

## కేంద్రం సంచలన నిర్ణయం కోట్ల ఐ ఆర్ సి టి సి ఐడీల బ్లాక్





**న్యూఢిల్లీ** రైల్వే టిక్కెట్ బుకింగ్‌లో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే టికెట్ రిజర్వేషన్ కోసం ఉపయోగించే అనుమానాస్పద ఖాతాలపై కఠిన చర్యలు తీసుకుంటూ సుమారు మూడు కోట్లకు పైగా ఐడీలను నిలిపివేసినట్లు కేంద్ర రైల్వే శాఖ వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల నిజమైన ప్రయాణికులకు టిక్కెట్లు సులభంగా లభించే అవకాశాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు.రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను వెల్లడించారు. టికెట్ బుకింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్న నకిలీ ఖాతాలను గుర్తించి, 2025 నాటికి భారీ స్థాయిలో చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. గత ఆరు నెలల్లో కోట్ల సంఖ్యలో హానికరమైన ఈమెయిల్ సందేశాలను కూడా నిరోధించినట్లు పేర్కొన్నారు.తత్కాల్ టిక్కెట్ల బుకింగ్‌లో పారదర్శకత పెంచేందుకు ఆధార్ ఆధారిత ఒకసారి ఉపయోగించే సంకేత సంఖ్య ధృవీకరణను ప్రవేశపెట్టారు. ఈ విధానం ద్వారా టికెట్ బుక్ చేసే వ్యక్తి గుర్తింపును వెంటనే నిర్ధారించుకోవచ్చు. దీంతో నకిలీ ఖాతాల ద్వారా టిక్కెట్లు బుక్ చేసే అవకాశాలు తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.అదేవిధంగా బహుళ స్థాయిల భద్రతా నియంత్రణలు, కాప్చా వ్యవస్థలు అమలు చేసి అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించే సాంకేతిక ఏర్పాట్లు చేశారు. వెబ్‌సైట్‌పై ఒత్తిడి తగ్గించేందుకు ఆధునిక సాంకేతిక వ్యవస్థలను ఉపయోగిస్తున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ఈ చర్యలతో టికెట్ బుకింగ్ ప్రక్రియ మరింత సురక్షితంగా మారడంతో పాటు, సాధారణ ప్రయాణికులకు తత్కాల్ టిక్కెట్లు పొందడం సులభమవుతుందని అధికారులు వెల్లడించారు.

## అవికా గోర్ తొలి ప్రేమికుల దినోత్సవం..



**ముంబై** పెళ్లి తర్వాత తమ తొలి ప్రేమికుల దినోత్సవాన్ని నటి అవికా గోర్, ఆమె భర్త మిలింద్ చంద్వానా ఎంతో సాధారణంగా, అర్థవంతంగా జరుపుకున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో వివాహ బంధంతో ఒక్కటైన ఈ జంటకు ఇది తొలి ప్రేమికుల దినోత్సవం కావడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. భారీ వేడుకలు, ఖరీదైన బహుమతుల కంటే కలిసి గడిపే సమయానికే ప్రాధాన్యం ఇస్తామని అవికా వెల్లడించింది. ఇది కేవలం ఒక రోజు కాదని, కలిసి నిర్మించుకుంటున్న తమ చిన్న ప్రపంచాన్ని గౌరవించుకునే సందర్భమని ఆమె భావోద్వేగంగా పేర్కొంది. ప్రేమ అంటే బహుమతులు కాదని, ఒక ప్రాణాన్ని కాపాడటమే నిజమైన ఆనందమని ఈ జంట తెలిపింది. ఇటీవల చిత్రీకరణ సమయంలో వీధి కుక్కల బారి నుంచి ఒక చిన్న పిల్లిని రక్షించి 'షిరీ' అని పేరు పెట్టుకుని ఇంట్లోకి తీసుకువచ్చారు. సంప్రదాయ బహుమతులకంటే ఈ నిర్ణయం తమ ఆలోచనలు, విలువలు ఒకటేనని చెప్పే నిదర్శనమని అవికా చెప్పింది. రోమాన్స్ అంటే ఆర్భాటం కాదని, కష్టకాలాల్లో ఒకరికొకరు అండగా నిలబడటం, కలిసి నవ్వుకోవడం, చేతులు పట్టుకుని నడవాలని అనిపించడమే అసలైన ప్రేమ అని ఆమె అభిప్రాయపడింది. పెళ్లి తర్వాత వచ్చిన ప్రశాంతత తమ బంధాన్ని మరింత బలపరచిందని ఈ జంట తెలిపింది. చిన్నారి పెళ్లి కూతురు ధారావాహికతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అవికా గోర్, ఆ తరువాత సినిమాలు, కార్యక్రమాల ద్వారా ప్రేక్షకులను అలరిస్తూ వస్తోంది. సామాజిక మాధ్యమాల్లో కూడా ఆమెకు మంచి ఆదరణ ఉంది.

## హీరోగా దర్శకుడు లోకేష్ కనగరాజ్ 'డీసీ' గ్లింప్స్ విడుదల




**చెన్నై** తమిళ చిత్రసీమలో విభిన్నమైన కథన శైలితో ప్రత్యేక గుర్తింపు పొందిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఇప్పుడు నటుడిగా కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నారు. 'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' వంటి చిత్రాలతో యాక్షన్ ప్రపంచాన్ని కొత్త దిశగా మలిచిన లోకేష్, ఇప్పుడు 'డీసీ' అనే చిత్రంతో హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ ప్రకటనతోనే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో చిత్రాలను తెరకెక్కించే సన్ పిక్చర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. లోకేష్ సరసన వామికా గబ్బీ కథానాయికగా నటిస్తున్నారు. సంగీత బాధ్యతలను అనిరుధ్ రవిచందర్ చేపట్టడం విశేషం. ఇప్పటికే ఈ కాంబినేషన్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్రబృందం విడుదల చేసిన 'డీసీ' గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇందులో లోకేష్ కనగరాజ్ గంభీరమైన, తీవ్ర భావోద్వేగాలతో కూడిన లుక్‌లో కనిపిస్తున్నారు. కఠినమైన శరీర భాష, లోతైన చూపులు, మౌనంలోనే భావాలను వ్యక్తపరచే తీరు ప్రత్యేకంగా నిలిచాయి. సినిమాలో ఆయన దేవదాస్ అనే పాత్రలో కనిపించనున్నట్టు సమాచారం. ఈ పాత్రలో లోకేష్‌ను పూర్తిగా కొత్త కోణంలో చూపించనున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడిగా తనకంటూ ప్రత్యేకమైన విశ్వాన్ని నిర్మించిన లోకేష్, ఇప్పుడు నటుడిగా కూడా అదే స్థాయి ప్రభావం చూపుతారా అన్నదే ప్రధాన చర్చగా మారింది. యాక్షన్, భావోద్వేగాలు, గాఢమైన కథనంతో ఈ చిత్రం రూపొందుతోందని తెలుస్తోంది. గ్లింప్స్‌లో చూపించిన విజువల్ టోన్, నేపథ్య సంగీతం సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. దర్శకుడి కుర్చీ నుంచి నటుడి స్థాయికి మారుతున్న లోకేష్ కనగరాజ్ ప్రయాణం ఎలా ఉంటుందో చూడాలని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'డీసీ'తో ఆయన మరోసారి సినీ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.

## పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు కొలంబోలో ప్రియురాలితో కనిపించిన పాండ్య



**కొలంబో** టీ20 ప్రపంచకప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందు భారత జట్టు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య మరోసారి వార్తల్లో నిలిచాడు. కొలంబోలోని ఓ హోటల్ లాబీలో తన ప్రియురాలు మహిక శర్మతో కలిసి కనిపించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం విదేశీ పర్యటనల సమయంలో ఆటగాళ్లు కుటుంబ సభ్యులతో ఉండకూడదనే నియమం ఉన్నప్పటికీ, పాండ్య ప్రియురాలితో కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ విషయంపై జట్టు యాజమాన్యం నుంచి అధికారిక స్పందన వెలువడలేదు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా పాండ్య తన మెడపై 'ఎమ్' అనే అక్షరాన్ని టాటూగా వేయించుకున్నాడని సమాచారం. అది తన ప్రియురాలి పేరులోని మొదటి అక్షరమని ప్రచారం జరుగుతోంది. కొంతకాలంగా ఇద్దరూ సంబంధంలో ఉన్నట్లు క్రీడా వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇటీవల జరిగిన మ్యాచ్‌లో తన ప్రదర్శనను కూడా ఆమెకు అంకితమిచ్చినట్లు పాండ్య పేర్కొన్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, టీ20 ప్రపంచకప్ పోటీల కోసం శ్రీలంక చేరుకున్న భారత జట్టుకు ఘన స్వాగతం లభించింది. స్థానిక కళాకారులు సంప్రదాయ వాద్యాలతో ఆటగాళ్లకు స్వాగతం పలికారు. భారత్□పాకిస్థాన్ పోరుకు ముందు ఈ పరిణామం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## చిన్నస్వామికి కొత్త కళ భారత దిగ్గజాల పేర్లతో స్టాండ్లు





**బెంగళూరు** బెంగళూరులోని చిన్నస్వామి మైదానం త్వరలో కొత్త రూపాన్ని సంతరించుకోనుంది. క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో కర్నాటక క్రికెట్ సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. భారత క్రికెట్‌కు విశేష సేవలందించిన దిగ్గజాల పేర్లను స్టేడియంలోని స్టాండ్లకు పెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు మాజీ కెప్టెన్లు అనిల్ కుంబ్లే, రాహుల్ ద్రవిడ్ అలాగే భారత మహిళల జట్టు తొలి కెప్టెన్ శాంత రంగస్వామి పేర్లతో స్టాండ్లు ఏర్పాటు చేయనున్నట్లు సంఘం వెల్లడించింది. భారత క్రికెట్ అభివృద్ధిలో వీరి పాత్రను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అనిల్ కుంబ్లే భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన స్పిన్నర్‌గా గుర్తింపు పొందాడు. టెస్టు క్రికెట్‌లో ఆరు వందలకు పైగా వికెట్లు సాధించి దేశానికి ఎన్నో విజయాలు అందించాడు. రాహుల్ ద్రవిడ్ తన స్థిరమైన ఆటతీరుతో భారత జట్టుకు ఎన్నో కీలక విజయాల్లో ప్రధాన పాత్ర పోషించాడు. టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్లలో అగ్రగామిగా నిలిచాడు. శాంత రంగస్వామి భారత మహిళల జట్టుకు తొలి కెప్టెన్‌గా చరిత్ర సృష్టించడంతో పాటు మహిళల క్రికెట్‌కు బలమైన పునాది వేసింది. గతంలో జరిగిన తొక్కిసలాట ఘటన తర్వాత చిన్నస్వామి మైదానంలో మ్యాచ్‌ల నిర్వహణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. అభిమానుల భారీ రద్దీ కారణంగా జరిగిన ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడంతో భద్రతా ఏర్పాట్లపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అనంతరం నియమించిన కమిషన్ నివేదిక ఆధారంగా పలు మార్పులు చేపట్టారు. ఇప్పటికే క్రికెట్ మ్యాచ్‌ల పునఃప్రారంభానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో మళ్లీ బెంగళూరులో అంతర్జాతీయ మ్యాచ్‌లు, ప్రముఖ లీగ్ పోటీలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టాండ్లకు దిగ్గజాల పేర్లు పెట్టడం ద్వారా చిన్నస్వామి మైదానం కొత్త గుర్తింపుతో అభిమానులను ఆకట్టుకోనుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com